సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in ఫ్యాక్స్: 91 22 2266 0358

అక్టోబర్ 5, 2018

**ది నవనిర్మాణ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణా, పై ఆర్బీఐ జరిమానా విధింపు.**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 47A(1) (c) రెడ్ విత్ సెక్షన్ 46 (4) (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనల ప్రకారం, భారతీయ రిజర్వు బ్యాంకు తమకు దఖలుపరచబడిన అధికారములతో ది నవనిర్మాణ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్, తెలంగాణా, పై ఎక్స్పోజర్ నియమాలు మరియు చట్టబద్ధమైన/ఇతర ఆంక్షలు - యూసీబీ లకు (UCBs) సంబంధించి భారతీయ రిజర్వు బ్యాంకు జారీ చేసిన ఆదేశాలు/ సూచనలు /నిబంధనలను, బ్యాంక్ ఉల్లంఘించినందులకు ఆ బ్యాంక్ పై ₹ 50,000/- (యాభైవేల రూపాయలు) నగదు జరిమానా విధించింది.

2. భారతీయ రిజర్వు బ్యాంక్ జారీ చేసిన షోకాజ్ నోటీసుకు, బ్యాంక్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చింది. ఈ సందర్భంగా కేసు సంబంధిత నిజానిజాలు, బ్యాంక్ ఇచ్చిన సమాధానం మరియు మౌఖిక వినతి పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై, అవి నగదు జరిమానా విధించదగినవేనని, భారతీయ రిజర్వు బ్యాంక్ నిర్ధారణకు వచ్చినది.

**అజిత్ ప్రసాద్**
అసిస్టెంట్ అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2018-2019/798**